ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 192

గురువారం 29 జనవరి 2026 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## విశాఖలో విఫలం!




07



# 'పాతగుట్ట' బ్రహ్మోత్సవాలు షురూ

**స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన అర్చకులు**

**30న ఎదుర్కోలు, 31న తిరుకల్యాణం, ఫిబ్రవరి 1న రథోత్సవం**

వివరాలు 2లో..

రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట దేవస్థానానికి అనుబంధ ఆలయమైన పూర్వగిరి(పాతగుట్ట) శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తివాచనం, రక్షాబంధనం, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనంతో ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యుల అర్చకత్వంలో అర్చకులు వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.





## సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ

30న ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం

.. వివరాలు 2లో



# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

## పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం

- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

3





## ఏదొక రోజు బాంబు పేలుస్తా

నా నియోజక వర్గానికి నిధులెందుకివ్వరు?

నిధులన్నీ రేవంత్, భట్టి, ఉత్తమ్ నియోజక వర్గాలకేనా?

మండిపడ్డ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

.. వివరాలు 2లో

# పురపోరుతోనే కాంగ్రెస్‌కు గుణపాఠం

**ఆరూరి రమేష్‌కు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన కేటీఆర్**

**కడియం వల్లే బీఆర్ఎస్‌ను వీడా: ఆరూరి**



3


తెలివి లేనోడు, ఓపిక లేనోడు ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని సీఎం రేవంత్రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందని, ప్రజల గురించి పట్టించుకునే తీరిక గానీ, ఉద్దేశ్యం గానీ సీఎం రేవంత్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు.

## మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

- పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక
- సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పలేదు
- మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

3





# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

- ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం
- జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారానికి వెళుతుండగా దుర్ఘటన
- బారామతిలో అదుపుతప్పి విమానం ల్యాండ్ క్రాష్
- రన్వే పై ఎమర్జెన్సీ ల్యాండింగ్కు విఫలయత్నం.. రాయిని ఢీకొట్టడంతో విస్ఫోటనం
- అగ్నిగోళంలా జ్వాలలు. అజిత్ తోపాటు మరో నలుగురి మృతి
- మహారాష్ట్ర ప్రజలకు తీరని లోటు అజిత్ మృతిపట్ల ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
29 జనవరి
2026



# మున్సిపల్ ఎన్నికల్లో సీఎం ప్రచారం

## 3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 28 :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వంకూడా మొదలయ్యింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

# సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

## ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ

## 30న ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం



**హైదరాబాద్,జనవరి28 :** తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి-ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది. మొత్తానికి 30వ తేదీన జరిగే విచారణ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా కనిపిస్తోంది.

# ఏదొక రోజు బాంబు పేలుస్తా

## నా నియోజక వర్గానికి నిధులెందుకివ్వరు?

## నిధులన్నీ రేవంత్, భట్టి, ఉత్తమ్ నియోజక వర్గాలకేనా?

## మండిపడ్డ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్ :** నల్గొండజిల్లా మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒకరోజు బాంబు పేలుస్తానని, మునుగోడు అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించడం లేదని సీఎం రేవంత్ రెడ్డిపై ఒంటికాలుపై లేశాడు. వారం రోజుల్లో బిల్లులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, మూడు వారాలు దాటినా బిల్లులు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడులో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు మధ్యలో ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లించమని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను అడిగితే, బిల్లులు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని చెబుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడం గల్, ఆర్థిక శాఖా ఆర్థిక శాఖా మంత్రి నియోజకవర్గం మధిర, సాగునీటి పారుదలశాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గం హుజూర్నగర్కు నిధుల కేటాయింపు జరుగుతున్నదని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. బిల్లుల కోసం ఎదురుచూసి విసిగిపోయానని, తక్షణమే బిల్లులు చెల్లించకపోతే ఏదో ఒకరోజు బాంబు పేలుస్తానని హెచ్చరించారు.

# ఎసిబికి చిక్కిన నార్నూర్ ఎ.ఇ. శ్రీకాంత్ డిస్మిస్

## వినీతికి పాల్పడితే కటకటాలే...బ్లాక్ లిస్టులో వివరాలు

## హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. వి. పి. గౌతం

**హైదరాబాద్,జనవరి28 :** విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడి, లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల అవుట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గం శ్రీకాంత్ ను ఉద్యోగంలో నుంచి తొలగించామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ఇతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు, భవిష్యత్తులో ఎక్కడా ఉద్యోగం రాకుండా వివరాలను బ్లాక్ లిస్టులో పెడుతున్నట్లు ప్రకటించారు. శ్రీకాంత్ గత ఏడాది మే నెల నుంచి విధులను నిర్వహిస్తూ మంగళవారం నాడు నార్నూర్ లో ఇందిరమ్మ లబ్దిదారుల నుంచి లంచం డిమాండ్ చేసి, రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. బిల్లుల విడుదల నిమిత్తం ఇండ్ల ఫోటోలు అప్ లోడ్ చేయడానికి అధికారులెవరైనా నిరాకరిస్తే, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా లబ్దిదారులే స్వయంగా పోటోలను అప్ లోడ్ చేసుకోవచ్చని ఎండి సూచించారు. లబ్దిదారులు తమ మొబైల్ ఫోన్ లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. అందులో తమ ఫోన్ నెంబరుతో లబ్దిదారుగా లాగిన్ అయిన తరువాత డ్యాష్ బోర్డులో వారికి సంబంధించిన వివరాలన్నీ కనిపిస్తాయి. ఇంటికి సంబంధించి 'క్యాప్చర్ స్టేజ్ వైజ్ ఫోటో గ్రాఫ్స్' అని ఇంటి నిర్మాణపు దశలు ఉంటాయి. అందులో గ్రౌండింగ్, బేస్ మెంట్ , వాలింగ్, శ్లాబ్ లెయిడ్ , కంప్లీషన్ అని ఉంటాయి. వాటిలో ఏ దశ ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుందో దానిపై క్లిక్ చేసి, ఆ దశకు తగినట్లుగా నిర్దేశిరచిన వివరాలను పొందుపరుస్తూ, ఇంటి ఫోటోలను తీసి లబ్దిదారులే స్వయంగా అప్ లోడ్ చేయవచ్చు. పేదలకు శాశ్వతమైన లబ్ది చేకూర్చే బృహత్తరమైన సంక్షేమ కార్యక్రమంలో అవినీతికి పాల్పడుతూ, లంచాలను డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎండి గౌతం స్పష్టం చేశారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న వారు జైలుకు వెళ్లడమే కాకుండా, తదుపరి వారికి ఎక్కడా ఉద్యోగాలు లభించవని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వివిధ రకాల విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ సిబ్బంది అయినా, డిప్యూటేషన్ పై వచ్చిన వారైనా, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అయినా ,అవినీతికి పాల్బడితే కేసులు ఎదుర్కోవాల్సిందే అని హెచ్చరించారు. ఈ అంశంలో ప్రజలకు ఏమైనా ఫిర్యాదులుంటే 1800 599 5991 కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని కోరారు.

# వనమంతా జనమయం..

## గద్దెనెక్కిన సారలమ్మ.. పోటెత్తిన భక్తజనం

## శివాలెత్తిన మేడారం మహా జాతర

## ఆదివాసీ గిరిజన సంప్రదాయాలతో కన్నెపల్లి గుడిలో ప్రత్యేక పూజలు

## సారలమ్మకు మంగళ హారతులతో మహిళల స్వాగతం

## తరలి వచ్చిన మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్

## జంపన్నవాగులో భక్తుడి గల్లంతు



**వరంగల్ :** వనమంతా జనమ యమైంది. అమ్మవార్ల ఆగమనంతో మేడారం పులకరిం చింది.. కోట్లాది మంది భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ఉద్విగ్న క్షణాలు రానే వచ్చాయి. భక్తుల జయజ యధ్వానాల నడుమ కన్నెపల్లి నుంచి వచ్చిన సారలమ్మ.. పునుగండ్ల నుంచి వచ్చిన పగిడిద్దరాజు... కొండాయ్ నుంచి వచ్చిన గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరడంతో మహా జాతరకు పూర్తిశోభ చేకూరినట్టయింది. కన్నెపల్లి నుంచి సారలమ్మ గద్దె పైకి రాగానే ఆ ప్రాంగణమంతా భక్తుల నినాదాలతో హోరెత్తింది.. జై సారలమ్మ...జై పగిడిద్దరాజు...... జై గోవిందరాజు అంటూ పెద్ద పెట్టున నినాదాలు మిన్నంటా యి. మరోవైపున లక్ష్మీదేవేరులు, గట్టమ్మలు దారి పొడవునా శివాలు ఊగుతూ నా బిడ్డ సారలమ్మ... నా తమ్ముడా జంపన్న అంటూ సార్లమ్మతోపాటు గద్దె వైపునకు చేరారు. కన్నెప ల్లిలోని సారలమ్మ గుడి వద్ద ప్రధాన పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సారలమ్మను గద్దెలపైకి తీసుకొచ్చేందుకు సిద్ధం చేస్తుండగా గుడి చుట్టూ శివశక్తులు, లక్ష్మీదేవేరులు, గట్టమ్మలు పూనకాలతో ఊగిపో యారు, తమ ఇళ్లకు రా బిడ్డా అంటూ ఆహ్వానించారు. అంతకుముందు మేడారంలోని సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలనూ శుద్ధిచేశారు. గద్దెలపై తల్లులు కొలువుదీరేందుకు అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన ద్వారం వద్ద తడి బట్టలతో పడుకున్న ఆడపడు చులుసారలమ్మ గుడి నుంచి బయటకు వస్తుండగా ప్రధాన ద్వారం నుంచి దాదాపు ఫర్లాంగు వరకు దారి పొడవునా పెళ్లి కావల్సిన యువతులు, అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలు, సంతానం లేనివారు పడుకోగా వారిపై నుంచి సారలమ్మ నడుచుకుంటూ మేడారానికి బయలుదేరారు. ఈ సందర్భంగా సారలమ్మను తమ ఇళ్లకు రావాల్సిందిగా కన్నెప ల్లి వాసులు వేడుకున్నారు. వారి ఆహ్వానాన్ని మన్నించిన అమ్మవారు గడపగడపకూ తిరుగుతూ వారినుంచి హారతులు స్వీకరించారు. కన్నెపల్లి నుంచి నడుచుకుంటూ వస్తున్న అమ్మవారిని దారి పొడవునా భక్తజనం జైసారలమ్మ, జై సమ్మక్కా అంటూ నినాదాలు చేసుకుంటూ ఆమెను అనుసరించారు.

### పులకరించిన జంపన్న వాగు...

సారలమ్మ జంపన్న వాగులో తమ్ముడిని కలిసేందుకు కాలు మోపగానే అక్కడ శివశక్తులు పూనకాలతో ఊగిపోయారు. రెండేళ్ల ఎడబాటు అనంతరం కలుసుకున్న అక్క, తమ్ముళ్లు ఒకరికొకరు కుశలప్రశ్నలు వేసుకున్నారు. అమ్మకు ఏమి చెప్పాలిరా తమ్ముడా అంటూ జంపన్నను "తీ్మయంగా పలకరించగా అమ్మ(సమ్మక్క), నాన్న(పగిడి ద్దరాజు) కుశలమేనని చెప్పి గద్దెలపైకి



చేరారు. అనంతరం భక్తుల జయజయ ధ్వానాల నడుమ సారలమ్మ గద్దెపై కొలువు దీరారు. తెప్పటికే గద్దెలకు చేరుకున్న తండ్రి పగిడిద్దరాజు, మేనబావ గోవిందరాజులు సారలమ్మను ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలికారు.

### పూనగండ్ల నుంచి మేడారానికి పగిడిద్దరాజు..

సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువు దీరడంతో మహాజాతర మొదలైంది. భార్య సమ్మక్కను, బిడ్డ సారలమ్మను, మేనల్లుడు గోవిందరాజు, కొడుకు జంపన్నను కలుసుకునేందుకు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగండ్ల గ్రామం నుంచి



మంగళవారం మధ్యాహ్నం బయలుదేరి ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం సమీపంలోని గుండ్ల వాగు వద్దకు చేరుకుని అక్కడే రాత్రి బస చేశారు. పగిడిద్దరాజుకు కర్లపల్లి, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆదివాసీలు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం 7గంటలకు లక్ష్మీపురం నుంచి బయలుదేరి మొద్దులగూడెం, పస్రా, ప్రాజెక్టు నగర్, వెంగళాపురం, ఏలుబాక, పడిగాపూర్ గ్రామాల మీదుగా మేడారంలోని కంకవనానికి సాయంత్రం చేరుకున్నారు. అటు తరువాత గద్దెపై ఆశీనులయ్యారు. ఏటూరునాగారం మండలం కొండాయిగ్రామం నుంచి గోవిందరాజులు బుధవారం మధ్యాహ్నం బయలుదేరి సాయంత్రానికి మేడారం సమీపంలోని ఊరట్టం చేరుకోగా సమ్మక్క పూజారులు ఘనంగా స్వాగతం పలికి గద్దెలపైకి తీసుకువెళ్లారు.

ఘనంగా స్వాగతం పలికిన మంత్రులు...

సారలమ్మను కన్నెపల్లి నుంచి ఆదివాసి సంస్కృతీ సంప్రదాయాల ప్రకారం చీర, సారె అందించడానికి ప్రభుత్వం తరపున రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తరలి వచ్చారు. వారితో పాటు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, మేడారం ట్రస్టు బోర్డు చైర్పర్సన్ ఇరుప సుకన్య సునీల్, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్, ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా, ములుగు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కల్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఆదిపరాశక్తి సమ్మక్క రాక...

కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పు... ఆదిపరాశక్తి... సమ్మక్క గురువారం రానున్నారు. మేడారం సమీపంలోని చిలకలగుట్ట నుంచి అమ్మవారిని తీసుకురావడంతో జాతర ప్రధానఘట్టం మొదలవుతుంది. గద్దెలపైన తల్లి, కూతుళ్లు(" ఎమ్మక్క సారలమ్మ) కొలువుదీరడంతో భక్తులు మొక్కులు చెల్లించుకోవడం మొదలు పెడుతారు. చిలకలగుట్టవద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

## పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక

## పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక

## మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది

## సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పులేదు

## దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు

## మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం,జనవరి28 :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విబేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ పక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు పక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ బాధ్యులు తదేక దృష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలిచి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ÷ఎన్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు భట్టి. తమ కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుంది.. రాష్ట్ర భవిష్యత్తే తమ లక్ష్యమని అన్నారు. ప్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను తాను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారని ఫైర్ అయ్యారు భట్టి. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు భట్టి. సిఎం లేనప్పుడు ప్రధాన సమస్యలను చర్చించేందుకు తనతో కలిసినట్లు వెల్లడించారు. ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ÷ర్ అయ్యా రు. సీఎం రేవంత్ దేశంలో



లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారని ఆ విషయాలను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే రాసే వారితో చూపించే వారితో కలుస్తారా? అని ప్రశ్నించారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తు తమ అందరి ఆలోచన లక్ష్యం అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తులపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని.. బల్దియాల్లోనూ అత్యధిక స్థానాలు గెలుస్తా మని ధీమా వ్యక్తం చేశారు.

'మున్సిపల్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాన్ని ప్రజాభవంలో చర్చించాం. నిజామాబాద్ పార్లమెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొన్నిచోట్ల సమస్య ఎదురైనందున అందుకు సంబంధించిన మంత్రులు నాతో సమావేశం అయ్యారు. ప్రజాధరణ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవ చేయాలని కోరుకునేవారు కొన్ని ప్రాంతాల్లో ఎక్కువమంది మున్సిప ల్ టికెట్లను ఆశిస్తారు అందులో తప్పులే దు. ఆ జిల్లా ఇన్చార్జి మంత్రులు స్థానిక శా సనసభ్యులు సమష్టిగా నిర్ణయం తీసుకొని గెలుపు అవకాశాలు ఉన్న వారికి టికెట్లు కేటాయిస్తరు. సింగరేణి టెండర్ల అంశంలో పూర్తి ఆధారాలతో స్పష్టత ఇచ్చాను. ఇంకా అందులోనే తిరుగుతాను అంటే వాళ్ల కర్మ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశాం. రేర్, క్యూర్ ప్యూర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధి కోసం గ్లోబల్ సమ్మిట్ లో 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం' అని తెలిపారు.

ప్రతి అక్షరం.. ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
29 జనవరి
2026





# 'పాతగుట్ట' బ్రహ్మోత్సవాలు షురూ



## స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన అర్చకులు

## 30న ఎదుర్కోలు, 31న తిరుకల్యాణం, ఫిబ్రవరి 1న రథోత్సవం

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట దేవస్థానానికి అనుబంధ ఆలయమైన పూర్వగిరి(పాతగుట్ట) శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తివాచనం, రక్షాబంధనం, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనంతో ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యుల అర్చకత్వంలో అర్చకులు వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. సాయంత్రం అంకురారోపణం, మృత్సంగ్రహణం నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ప్రత్యేక పూజలతో ఉత్సవాల సందడి షురూ అయింది. ఈ నెల 28న మొదలైన బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 3 వరకు.. వారం రోజుల పాటు వైభవంగా సాగనున్నాయి. ఇక ఫిబ్రవరి 3న నిర్వహించే అష్టోత్తర శతఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి కానున్నాయి. ఇక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్య ఘట్టాలు 30న స్వామివారి ఎదుర్కోలు మహోత్సవం, 31న తిరుకల్యాణ మహోత్సవం, ఫిబ్రవరి 1న దివ్యవిమాన రథోత్సవం జరగనున్నాయి.

### నయనానందకరంగా నారసింహుడి

### బ్రహ్మోత్సవ సందడి

పాతగుట్టలో వేదమంత్రోచ్ఛారణల మధ్య సన్నాయి మేళాల హోరులో బుధవారం తొలిరోజు బ్రహ్మోత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. ముందుగా పవిత్ర జలంతో ఆలయ పరిసరాలను సంప్రోక్షణ చేసిన అర్చకులు, లక్ష్మీ సమేత నారసింహులకు రక్షాబంధనం గావించారు. అనంతరం వేదపండితుల పారాయణాల మధ్య, మంగళ వాయిద్యాలు, సన్నాయి మేళాల హోరులో పుణ్యాహవచనం తంతును వైభవంగా నిర్వహించారు. స్వస్తివాచనం, రక్షాబంధనం, పుణ్యాహవచనంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా తెప్పించిన పూలతో చూడముచ్చటగా ముస్తాబు చేశారు. వజ్రవైఢూర్యాలు, ముత్యాల హారాలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ముఖ మండపంలో లక్ష్మీనరసింహులను అధిష్టింపజేసి స్వస్తివాచనం, పుణ్యాహవచనం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రక్షాబంధనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటె డిప్యూటీ కమిషనర్, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ వినోద్ రెడ్డి, ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ, ఏఈవో మహేష్, సూపరింటెండెంట్ సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు ధ్వజారోహణం, భేరిపూజ, దేవతాహ్వానం

పాతగుట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం ఆలయంలో ధ్వజారోహణం, భేరిపూజ, దేవతాహ్వానం పూజలను నిర్వహించనున్నారు. ధ్వజారోహణ తంతు ద్వారా బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించనున్నారు.

# పులి దాడి చేయదు.. ప్రజలు ఆందోళన చెందొద్దు

### యాదగిరిగుట్ట డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదాద్రి జిల్లాలో గత పది రోజులుగా సంచరిస్తున్న పులికి మనుషులపై దాడి చేసే స్వభావం ఉండదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని యాదగిరిగుట్ట డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు తెలిపారు. తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో పులి దాడితో లేగదూడ చనిపోయిన ప్రదేశాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గ్రామ శివారు అటవీ ప్రాంతంలో పులి సంచారం నేపథ్యంలో ప్రజల భద్రత, రైతులు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972, పులుల సంరక్షణ నిబంధనల ప్రకారం.. పులులకు హాని కలిగించే హక్కు ఎవరికీ లేదన్నారు. పులి జాతీయ జంతువు కావడంతో.. ఏ విధమైన హాని కలిగించినా జాతీయ స్థాయిలో తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. ఎవరైనా పులికి హాని కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పులి సామాన్య ప్రజలపై ఎట్టిపరిస్థితుల్లో దాడి చేయదని, పులి సురక్షితంగా జిల్లా నుండి వెళ్లిపోయే వరకు రైతులు ఓపికగా ఉండాలని సూచించారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్న ఆయన.. ఫారెస్ట్ అధికారులు సూచించే జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ గౌడ్, తుర్కపల్లి ఎస్ఐ తక్యుద్దీన్, ఫారెస్ట్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే మోడల్ మున్సిపాలిటీగా యాదగిరిగుట్ట

### యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్

### యాదగిరిగుట్టలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించిన నాయకులు




యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ఫిబ్రవరి 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో యాదగిరిగుట్టను మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్ తెలిపారు. యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను బుధవారం వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీపీఐతో కలిసి పోటీ చేస్తుందని ప్రకటించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న 12 వార్డులకు గానూ 11 స్థానాల్లో కాంగ్రెస్, ఒక వార్డులో సీపీఐ పోటీ చేస్తుందని వెల్లడించారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో ఉన్న మొత్తం 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను, కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సరే.. యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కూటమి పోరాడి 7 స్థానాలను గెలుచుకుందని, ఈసారి అదే కూటమి మొత్తం 12 స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 2019లో కాంగ్రెస్ కూటమి 7 స్థానాల్లో గెలిచినా.. ఆనాడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా ఉన్న గొంగిడి సునీత, కడియం శ్రీహరి, కర్నె ప్రభాకర్ ను ఎక్స్ అఫిషియో ఓట్లుగా వాడుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. అనైతికంగా యాదగిరిగుట్ట చైర్మన్ పీఠాన్ని లాక్కుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బంగారపు బిక్షపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్‌ల గుడ్ల నరేష్, మండల నాయకుడు వంగపల్లి అరుణ్ తదితరులు ఉన్నారు.

# ఈసీ రూల్స్ పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ నిర్వహించాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు

### యాదగిరిగుట్టలో నామినేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను బుధవారం వారు వేర్వేరు సమయాల్లో సందర్శించారు. నామినేషన్ కౌంటర్లు, హెల్ప్ డెస్క్, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 30 వరకు నామినేషన్ పత్రాల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ పేపర్లతో పాటు అన్ని పత్రాలు సమగ్రంగా ఉంటేనే నామినేషన్ స్వీకరించాలని అధికారులకు స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలులో అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని, నామినేషన్ ఫిలప్ నకు సంబంధించి అవసరమైన సూచనలు ముందుగానే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ సెంటర్ పరిసరాల్లో జనం గుంపులుగా ఏర్పడకుండా చూడాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు తావివ్వకుండా.. శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తేదీలను పోటీ చేసే అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని, నామినేషన్ల స్వీకరణ నుండి కౌంటింగ్ ప్రక్రియ వరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# అవునూ...వారంతా 44 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు...!!

### ఖుషీ.. ఖుషీ గా గడిపిన 44 ఏళ్ల పాత దోస్తులు





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 44 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా యాదగిరిగుట్టలో బుధవారం కలుసుకుని ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 44 సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి యాదగిరిగుట్ట వేదికగా నిలిచింది. నాడు బోధించిన ఐదుగురు ఉపాధ్యాయులను కూడా ఆహ్వానించి ఘనంగా సన్మానించుకొని తమ ఆత్మీయతను చాటుకున్నారు. నాటి ఉపాధ్యాయులు బసవరాజు, అంజిరెడ్డి, ఎస్. నరసింహారెడ్డి, శ్రీరామ్ చంద్ర, ముత్తయ్య తదితర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని యాదగిరిగుట్టలోనీ విద్యుత్ శాఖలో ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో లైన్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న బత్తిని కృష్ణ తదితరులు చొరవ తీసుకొని ఏర్పాట్లు చేశారు. మరింగంటి సంపత్ కుమార్, రమేష్, కొడకండ్ల లక్ష్మణాచార్యులు, వెంకటేశ్వర్లు, శివయ్య, ప్రభు యాదగిరిగుట్ట పట్టణ ప్రముఖ మహిళా సంఘం నాయకురాలు ఆకుల పద్మ, ప్రసన్న రెడ్డి, అరుణ, వరలక్ష్మి తదితర 50 మంది నాటి పదో తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా నాటి స్మృతులను వారు గుర్తు చేసుకుని మురిసిపోయారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో కలుసుకోవడం ఆనందంగా ఉందని వారు ఖుషీ... ఖుషీగా గడిపారు.

# హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యవర్గం

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ



భువనగిరి, రోమింగ్ న్యూస్: హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ కు బుధవారం ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల సందర్భంగా ఎంపికైన నూతన కార్యవర్గానికి తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన శైలజ రేఖల, ఉపాధ్యక్షులుగా నియమితులైన ఎన్.సునీల్ కుమార్, కె.సుధాకర్, కార్యదర్శిగా నియమితులైన పి.విజయశాంతి, అసోసియేట్ ప్రెసిడెంట్ గా నియమితులైన కే.ఆనంద్, ఆర్. బిక్షం, జాయింట్ సెక్రటరీగా నియమితులైన బి.సోనీ, కోశాధికారి బి.వెంకటయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రమాదేవి, పబ్లిసిటీ సెక్రటరీ ఏ.కృష్ణవేణి, కార్యవర్గ సభ్యులుగా నియమితులైన ఎ.చంద్రకళ, ఎస్.కరుణశ్రీలకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల పై ఫిర్యాదులకై హెల్ప్ లైన్

### ఫోన్ నెంబర్ 9390830087 ఏర్పాటు

### జనగామ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ, జనవరి 28: (రోమింగ్ న్యూస్ ) : త్వరలో జరగబోయే సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి అభ్యంతరాలు తెలపాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా వెంటనే జనగామ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 9390830087 ఫోన్ నెంబర్లో ఫిర్యాదు చేయవచ్చని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేష్ కుమార్ బుధవారం తెలిపారు. ప్రజలు ఎన్నికలకు సంబంధించిన సమస్య , సందేహాలను నివృతి, అలాగే నిబంధనలు ఉల్లంఘనలపై ఫిర్యాదులను, సక్రమంగా ఎన్నికలు నిర్వహించడంలో సలహాలను కూడా తెలుపుతూ హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేయవచ్చని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ నందు సెల్ 9390830087 నెంబర్‌తో హెల్ప్ డిస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పూర్తి వివరాలకై ఖచ్చితమైన సమాచారం కోసం మరియు వివరాలకై హెల్ప్ డెస్క్ ను నెంబర్ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు , అలాగే ఏమైనా సందేహాలు మరియు సమస్యలు ఉన్నట్లయితే హెల్ప్ డెస్క్ ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు, ఎన్నికలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన జరుగి తే కూడా ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు, ఇట్టి హెల్ప్ డెస్క్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.







# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

**రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు**

**రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం**

**క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు**

**రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్,జనవరి28 :** ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్ధ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ÷ర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్ధ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్ధలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక ÷ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్ధాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్ధితులు క్షేత్రస్ధాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్ధానిక పరిస్దితులను బట్టి మండల స్ధాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్ధ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్ధ అందుబాటులో ఉంది. వ్యవస్టను క్షేత్రస్ధాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమిషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యిమంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాధ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి పాల్గొన్నారు.

# బోధనలో నాణ్యత పెరగాలి

**ప్రతి విద్యాసంస్ధలో మెరుగైన బోధన**

**విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష**

**హైదరాబాద్,జనవరి28 :** ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్ధలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్ధలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్ధలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రోపెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా , పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో భారీగా కురుస్తున్న మంచు

**శ్రీనగర్‌కు పలు విమానాలు రద్దు**

**శ్రీనగర్,జనవరి28 :** జమ్మూకశ్మీర్‌లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గండేర్‌బల్ జిల్లాలోని సోనామార్గ్‌లో మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పలు ఇళ్లు, రిసార్ట్‌లు, వాహనాలను మంచు కప్పేసింది. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెస్క్యూ సిబ్బంది, స్థానిక అధికారులు అక్కడికి చేరుకొని.. సహాయక చర్యలు ప్రారంభించారు. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు వెల్లడించారు. మంగళవారం కశ్మీర్ అంతటా మంచు తీవ్రంగా కురిసిన క్రమంలో.. అధికారులు జమ్మూ-శ్రీనగర్ జాతీయరహదారిని మూసివేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో పలు విమానాలను రద్దు చేశారు. దీంతో అనేకమంది పర్యాటకులు అక్కడే చిక్కుకుపోయారు.

# పురపోరుతోనే కాంగ్రెస్‌కు గుణపాఠం

**ఆరూరి రమేష్‌కు కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించిన కేటీఆర్**

**కడియం వల్లే బీఆర్‌ఎస్‌ను వీడా: ఆరూరి**



**హైదరాబాద్ :** తెలివి లేనోడు, ఓపిక లేనోడు ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని సీఎం రేవంత్రెడ్డిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందని, ప్రజల గురించి పట్టించుకునే తీరిక గానీ, ఉద్దేశ్యం గానీ సీఎం రేవంత్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. హామీల అమలును ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులు, అబద్ధాలకు దిగుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పూర్తిగా అబద్దాల మీద పరిపాలన చేయ డం అలవాటు చేసుకున్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్లో బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్రవు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీ లో చేరారు. రమేష్కు కేటీఆర్ పార్టీ కండువా కప్పి గులాబీ పార్టీలో ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రానున్న మున్సి పల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం భాయ మన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాక, కేవలం గత ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఆర్బీఐ, కాగ్ తమ పదేండ్ల కాలంలో కేవలం కేసీఆర్ ప్రభుత్వం 2.80 కోట్ల అప్పు మాత్రమే చేసిందనిచెప్పిందని కేటీ ఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో తెచ్చిన ప్రతి పైసాను ప్రాజెక్టులు, ఆసుపత్రులు, విద్యాలయాల కోసం ఖర్చు చేశాం. 33 జిల్లాల్లో 33 మెడికల్, నర్సింగ్ కాలేజ్ లు కట్టామని చెప్పారు. కానీ, ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రూ.2.50 లక్షల కోట్ల అప్పుతో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టారా? ఆ నిధులు ఎటు పోయాయో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పుల పేరుతో హామీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాకుండా రానున్న ప్రతి ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్కు మద్దతు ఇచ్చి కేసీఆర్ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్, 12 ఏండ్లుగా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా టైంపాస్ చేస్తున్నాయని, అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందన్నారు.

**మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి..**

వచ్చే మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ నైజాన్ని ఇంటింటికీ వెళ్లి వివ రించాలని సూచించారు. ఈ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించడం ద్వారా 2028 లో తిరిగి కేసీఆర్ను ముఖ్యమంత్రిని చేసే దిశగా అడు గులు వేయాలని కోరారు. పార్టీ పాత, కొత్త నేతలంతా కలిసికట్టుగా పోరాడి గులాబీ జెండా ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారు. ఆరూరి రమేష్ అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోవడం దురదృష్టకరమని, రానున్న రోజుల్లో వరంగల్ రీజియన్లో లో పార్టీ మరింత పుంజుకుంటు ందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీల పట్ల ప్రజల్లో వ్యతి రేకత పెరిగిందని, బీఆర్‌ఎస్ శ్రేణులు ఐక్యంగా పోరాడి మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగం : హరీష్ రావు

**కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అన్నీ వైఫల్యాలే!**

**కాంగ్రెస్ వాళ్లే చేరడానికి సిద్ధమవుతారు... కానీ ఎవరిని చేర్చుకోం**

కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ఆగమైతుందని, పూర్తిగా దారి తప్పిందని హరీష్ రావు విమర్శించారు. రమేష్ తిరిగి బీఆర్‌ఎస్లోకి రావడమే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పతనానికి, బీజేపీకి స్థానం లేదనడా నికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఇంకో సంవత్సరం ఆగితే బీఆర్‌ఎస్ పార్టీలో చేరడానికి కాంగ్రెస్‌కలకనేతలే లైన్లు కడతారు.. కానీ ఎవరిని పార్టీలో చేర్చుకోమన్నారు. గతంలో ఏటా రూ. 2 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చేవాళ్లమని, కానీ రేవంత్ రెడ్డి ఒక్క రూ పాయి ఇవ్వకుండా 20 లక్షల మంది విద్యార్థుల చదువును ఆగం చేశా రని మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులు భయంతో గడపాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ హయాంలో 24 గంటల కరెంట్, సకా లంలో రైతు బంధు అందేదని, నేడు రైతు బంధు ఎప్పుడు పడుతుందో చెప్పే దిక్కే లేదని ఎద్దేవా చేశారు. నేను రాను బిడ్డ సర్కారు దవాఖా నకు అనే స్థాయికి వైద్య సేవలు పడిపోయాయని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ వారిని దారుణంగా వంచించిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను అడ్డుకోవాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని హరీష్ రావు ఆకాంక్షించారు. వరంగల్ జిల్లాలోని 12 నియోజక వర్గాలకు 12 స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేసి కేసీఆర్కు బహు మతిగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**కడియం వల్లనే బీఆర్‌ఎస్ వీడాను: ఆరూరి రమేష్**

వరంగల్ జిల్లాలో అనేక మంది మీద బురదజల్లి, వారు రాజ కీయంగా ఎదగకుండా చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని ఆరూరి రమేష్ ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డితో ములాఖాత్ అయ్యి, వరంగల్ జిల్లాలో అనేక మంది ఓటమికి కడియం కారణమయ్యారని ఆరోపించారు. అటువంటి పరిస్థితుల వల్లే తాను పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. చిన్నప్పుడు ఎవరైనా పిల్లవాడు ఇల్లు తప్పిపోయి గాయిగాయి తిరిగి వస్తే తల్లిదండ్రులు ఎంత సంబరపడతారో.. ఇప్పుడు బీఆర్‌ఎస్ పెద్దలకు తనని చూసి కూడా అంతే ఉందని ఆరూరి అన్నారు. కడియం శ్రీహరి లాంటి పాపాత్ముడు బయటకు వెళ్లిపోయా డు కాబట్టే, తిరిగి సొంత ఇంటికి రావాలని నిర్ణయం తీసుకున్నానని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మె ల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, శ్రీనివాస్డి, బాల్క సుమన్, మిట్టపల్లి సురేం దర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల నోరు కొడుతున్న ప్రధాని మోడీ

**ఉపాధిని మార్చడంపై నిరసనలో మహేశ్ కుమార్**



**మెదక్,జనవరి28 :** ప్రధాని మోడీ పేదవాళ్ళ నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస్తున్నాడని టీ పీసీసీ చీఫ్ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఖండిస్తూ మెదక్ జిల్లాలో నరేగా బచావో, బీజేపీ హటావో నినాదంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మోడీ గరీబోళ్లను కష్ట దుతున్నారని అన్నారు. గరిబోళ్ళకోసం సోనియా గాంధీ అనంతపురం పర్యటనలో ఉన్నపుడు పనికి ఆహార పథకం తీసుకొచ్చారని చెప్పారు. అనంతరపురంలో అన్ని ఇళ్లకు తాళాలు ఉంటే...సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ కు చెప్పి పనికి ఆహార పథకాన్ని మొదలు పెట్టారని చెప్పారు. గ్రామ జనం పటిష్టంగా ఉంటే గ్రామాలు సౌభాగ్యంగా ఉంటాయన్నారు. కానీ మోడీ, అదానీ, అంబానీల కోసం పనికి ఆహర పథకాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పనికి ఆహర పథకం కోసం సోనియా గాంధి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లో పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఫిబ్రవరి నాటికి గ్రామీణ ఉపాధీ హామీ పథకం తీసుకొచ్చి 20 ఏళు పూర్తవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గరిబోళ్ల పార్టీ, ఎస్సీ,ఎస్టీ ,బీసీల వెనుక కాంగ్రెస్ పార్టీ ఉంటుంది. మోడీకి వ్యతిరేకంగా గ్రామాల్లో మహిళలు ముందుకు సాగాలని మహేహ్ కుమర్ పిలుపునిచ్చారు.

# అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న కారు

**ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల మృతి**

**హైదరాబాద్,జనవరి28 :** హైదరాబాద్ శివారులోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యారు. ఆ ముగ్గురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు మేడిపల్లి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థుల కారు అత్యంత వేగంతో ప్రయాణిస్తోందని, డ్రైవర్ స్పీడ్‌ను కంట్రోల్ చేయలేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలిపారు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. వీరంతా ఒకే ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాద సమయంలో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా, లేదా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. విద్యార్థుల మృతితో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే వాహనదారులు, ముఖ్యంగా యువత సరైన జాగ్రత్తలు పాటించాలని మేడిపల్లి పోలీసులు సూచించారు. నగర శివార్లలో రోడ్లు ఖాళీగా ఉన్నాయని వేగం పెంచి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని.. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు వాడవద్దని సూచించారు.




ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
29 జనవరి
2026






# సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

## సరళంగా,సురక్షితంగా ఉండేలా చర్యలు




**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. దేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత సరళంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి. బుధవారం దిల్లీలో డాక్టర్.అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ యాప్‌ను జాతికి అంకితం చేశారు. 2009లో ఇదే రోజున అంటే జనవరి 28న ఆధార్‌ను లాంచ్ చేశారు. ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు. చిరునామా, మొబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌలభ్యం ఉంది. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను పంచుకోవచ్చు. ఎవరికైనా షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలాంటి సంక్లిష్టత లేకుండా యూజర్లకు అందుబాటులోకి సేవలు

ఈ యాప్ ద్వారా ఐదుగురి వరకు ప్రొ్గా÷ల్ వివరాలు క్రియేట్ చేసుకోవచ్చు.

# రథసప్తమికి 3.45 లక్షల మంది భక్తులు రాక

## వాహనాల రద్దీ కోసం మల్టీలెవల్ పార్కింగ్ ఆలోచన

**తిరుమల:** రథసప్తమి నేపథ్యంలో ఈ ఏడాది రికార్డుస్థాయిలో 3.45 లక్షల మంది భక్తులు మాడ వీధుల్లో వాహన సేవలను దర్శించుకున్నారని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు. వాహనాల రద్దీ నేపథ్యంలో తిరుమలలో త్వరలోనే మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామని, రాంభగీచా వద్ద భక్తుల తోపులాటలు నివారించేందుకు భవిష్యత్తులో పటిష్ఠ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో తితిదే, జిల్లా యంత్రాంగం, శ్రీవారి సేవకుల సమష్టి కృషితో ఈ సంవత్సరం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించామన్నారు. 9.42 లక్షల మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేశామన్నారు. లగేజీ కేంద్రాల ద్వారా గతంలో ఎన్నడూ లేనివిధంగా 3.56 లక్షల గ్యా÷-జడెట్లు, బ్యాగులు, డిపాజిట్ చేశామని, ఇది గత ఏడాదికంటే 73 శాతం అధికమన్నారు. ఆర్టీసీ బస్సుల ద్వారా 3,864 ట్రిప్పులతో 1,42,666 మంది భక్తులు తిరుమల, తిరుపతి మధ్య ప్రయాణించారన్నారు. సమావేశంలో తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# అజిత్ పవార్ మృతికి పలువురు సంతాపం

## కెసిఆర్, సీతక్క, కెటిఆర్ తదితరుల దిగ్భ్రాంతి

**హైదరాబాద్,జనవరి 28:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్ మృతిపట్ల ప్రధాని మోదీ సహా కేంద్రమంత్రులు, ప్రముఖ నేతలు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, మంత్రి సీతక్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కేటీఆర్ తదితరులు పవార్ మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అజిత్ పవార్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. రైతు ఉద్యమ నేతగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి, మహారాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ రాజకీయ నేతగా ఎదిగి, పలు హోదాల్లో పనిచేసిన పవార్ మరణం ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అజిత్ పవార్ అకాల మరణం పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఆయన మరణం మహారాష్ట్ర రాజకీయాలకు, ప్రజా జీవితానికి తీరని నష్టమని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ విషాద సమయంలో పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి తెలిపారామె. వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని మంత్రి సీతక్క భగవంతుణ్ని ప్రార్థించారు. అజిత్ పవార్ చనిపోవడం పట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్(÷ఖఅఅ అరతి।÷బి ఓజీర।బర ఐబీపజీస ఉనీబీట) తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో గొప్ప నాయకుడిగా ఎదిగిన వ్యక్తి అజిత్ పవార్ అని, ఆయన మరణం రాష్ట్ర రాజకీయాల్లో తీరని లోటు అని అన్నారు. అజిత్ మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అజిత్ పవార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(ఈనీసప।స ఓతినితిబబి।స ఐ÷ఖీ) సంతాపం తెలియజేశారు. అజిత్ పవార్ మరణ వార్త విని షాక్‌కు గురైనట్లు తెలిపారు. అజిత్ పవార్ మృతి ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అజిత్ పవార్ మృతికి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి

## ప్రజాసేవకు అంకితమైన నేత అని నివాళి

**న్యూఢిల్లీ,జనవరి 28 :** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎంతో ఖ్యాతి గడించారని కీర్తించారు. అజిత్ పవార్ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి, రాజకీయాల్లో రాణిస్తూ.. డిప్యూటీ సీఎం స్థాయికి అజిత్ పవార్ ఎదిగారని కీర్తించారు. మహారాష్ట్రకు సుదీర్ఘకాలం డిప్యూటీ సీఎంగా పనిచేశారని కొనియాడారు. మహారాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంపై పట్టు సాధించి.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించారని తెలిసి చాలా బాధపడుతున్నానని అన్నారు. పవార్ లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



**న్యూఢిల్లీ:** దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జిఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.

అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోదీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొని వెళ్లారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

- ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం
- జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారానికి వెళుతుండగా దుర్ఘటన
- బారామతిలో అదుపుతప్పి విమానం ల్యాండ్ క్రాష్
- రన్వే పై ఎమర్జెన్సీ ల్యాండింగ్కు విఫలయత్నం
- రాయిని ఢీకొట్టడంతో విస్ఫోటనం
- అగ్నిగోళంలా జ్వాలలు. అజిత్ తోపాటు మరో నలుగురి మృతి
- మహారాష్ట్ర ప్రజలకు తీరని లోటు అజిత్ మృతిపట్ల ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్‌ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

## రన్‌వేపై విజిబిలిటీ తక్కువతోనే ప్రమాదం

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**ముంబై :** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. ప్రాథమిక వివరాలను వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో బారామతి విమానాశ్రయంలో విజిబులిటీ తగ్గినట్లు తేలిందని మంత్రి తెలిపారు. ల్యాండింగ్ సమయంలో రన్‌వే స్పష్టంగా కనిపిస్తుందా లేదా అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు పైలట్లను ప్రశ్నించారని, రన్‌వే కనిపించడం లేదని వారు సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు. దీంతో భద్రతా కారణాల దృష్ట్యా విమానం కొంతసేపు గాల్లోనే చక్కర్లు కొట్టినట్లు ఆయన చెప్పారు. అనంతరం రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే సమయంలో మళ్లీ రన్‌వే కనిపిస్తుందా అని ఏటీసీ ప్రశ్నించగా, పైలట్లు సానుకూలంగా సమాధానం ఇచ్చారని, దాంతో ల్యాండింగ్‌కు అనుమతి ఇవ్వగా, ఆ క్షణాల్లోనే విమానం ప్రమాదానికి గురైందని తెలిపారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో లోతైన విచారణ చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పూర్తి వివరాలు సేకరించిన తర్వాత వాస్తవాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఇప్పటికే డీజీసీఏతో పాటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (౦౦ఎః)కి చెందిన ప్రత్యేక బృందాలు పుణెకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇదే అంశంపై డీజీసీఏ వర్గాలు కూడా స్పందించాయి. ల్యాండింగ్ సమయంలో రన్‌వేను స్పష్టంగా గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపాయి. అయితే అత్యవసర పరిస్థితిని సూచించే మేడే కాల్స్ పైలట్ల నుంచి అందలేదని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉందని, దర్యాప్తు పూర్తయ్యాకే ప్రమాదానికి గల అసలు కారణాలు తేలుతాయని అధికారులు చెబుతున్నారు.

# అజిత్ విమాన ప్రమాదంలో కుట్ర కోణం

## సుప్రీం పర్యవేక్షనలో దర్యాప్తు జరగాలి

## బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా :** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ ప్రాణాలు కోల్పోయిన ఘటనపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. అజిత్ మృతిలో కుట్రకోణం ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దేశంలో రాజకీయ నాయకుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అజిత్ మృతి చెందిన వార్త తనను దిగ్భ్రాంరతికి గురిచేసిందని మీడియాతో మాట్లాడుతూ మమతా బెనర్జీ అన్నారు. బీజేపీని వీడాలని ఆయన ఆలోచిస్తున్నారని ఇటీవల జరిగిన ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, రాజకీయ నాయకులకు సైతం భద్రత లేకుండా పోతోందన్నారు. ఈ ఘటన అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో మాత్రమే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానం మీద మాత్రమే తమకు నమ్మకం ఉందని, మరో ఇతర దర్యాప్తు సంస్థలపైన విశ్వాసం లేదని, దర్యాప్తు సంస్థలు తమ స్వేచ్ఛ కోల్పోయాయని ఆరోపించారు. కాగా, బారామతి విమాన ప్రమాదంపై విచారణ జరిపించాలని పలువురు రాజకీయ నేతలు సైతం డిమాండ్ చేశారు. అజిత్ పవార్ మృతికి సంతాపం తెలుపుతూ ఇందుకు దారితీసిన ప్రమాద ఘనటపై పారదర్శకమైన దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, వంచిత్ బహుజన్ అఘాడి నేత ప్రకాష్ అంబేద్కర్ తదితరులు కోరారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
29 జనవరి
2026





# షుగర్ ఉన్నవారు అంజీర పండ్లు తినొచ్చా?

డయాబెటిస్ అనేది ప్రపంచవ్యాప్తంగా చాలా మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్య. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో లేకపోతే, కాలక్రమేణా కళ్ళు, గుండె, మూత్రపిండాలు వంటి ముఖ్యమైన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉంది. ముఖ్యంగా అధిక చక్కెర వల్ల మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. దీనిని వైద్యులు డయాబెటిక్ నెఫ్రోపతి అని అంటారు. ఇది బయటకు కనిపించని సమస్య కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు తరచుగా అవసరమైన పరీక్షలు చేయించుకోవడం, సరైన జీవనశైలిని పాటించడం చాలా అవసరం.

## రోజుకు రెండు అంజీర పండ్లు..

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. అంజీర పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇందులో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఉపయోగపడుతుంది. 2019లో వచ్చిన ఒక పరిశోధన ప్రకారం, రోజుకు రెండు అంజీర పండ్లు తినడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అంతేకాదు.. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి సమస్యల నుంచి కూడా కొంత రక్షణ లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. రోజుకు రెండు అంజీర పండ్లు తింటే చాలు. అంతకంటే ఎక్కువ తినడం మంచిది కాదు. డ్రై అంజీర అయితే నానబెట్టి తినాలి. రాత్రి పడుకునే ముందు రెండు అంజీర పండ్లను నీటిలో నానబెట్టాలి. ఉదయం ఖాళీ కడుపుతో తినాలి. వీలైతే బాదం, వాల్‌నట్‌లతో కలిసి తినొచ్చు. ఇది రక్తంలో చక్కెర నియంత్రణతో పాటు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## అంజీర ప్రయోజనాలు

- మలబద్ధకం తగ్గుతుంది.
- బరువు తగ్గాలనుకునే వారికి ఇవి ఉపయోగపడతాయి. కానీ ఎక్కువగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంది.
- రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
- రోజూ అంజీర్ పండ్లు తినడం వల్ల హార్మోన్ల అసమతుల్యత కొంతవరకు తగ్గుతుంది. ముఖ్యంగా రుతు సమస్యలు ఉన్న మహిళలకు ఇవి ఉపయోగపడతాయని వైద్యులు చెబుతున్నారు.



# ఎక్కువగా స్వీట్లు తింటున్నారా? శరీరంలో జరిగే మార్పులు ఇవే.!

కొంతమందికి తీపి పదార్థాలంటే చాలా ఇష్టం. రోజూ తినే ఆహారం కంటే ఎక్కువగా స్వీట్లే కావాలనిపిస్తుంది. ఇలా స్వీట్లు తినాలనే కోరిక క్రమంగా ఒక అలవాటుగా మారుతుంది. భోజనం తర్వాతైనా, మధ్యలో చిరుతిండిగా అయినా.. సమయం ఏమిటన్నది లేకుండా తీపి తినాలనిపిస్తుంది. మొదట ఇది చిన్న విషయంగా అనిపించినా, తరచూ ఇలా జరుగుతుంటే ఆలోచించాల్సిన విషయమే. అలసటగా ఉన్నప్పుడు లేదా ఒత్తిడిలో ఉన్నప్పుడు చాలామంది స్వీట్ల వైపు ఎక్కువగా ఆకర్షితులవుతారు. అయితే ఎక్కువగా తింటే శరీరంపై దుష్ప్రభావాలు పడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## స్వీట్లు తినాలనే కోరిక ఎందుకు వస్తుంది?

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. స్వీట్లు తినాలనే కోరిక కేవలం రుచికి సంబంధించినది మాత్రమే కాదు. మన రోజువారీ జీవనశైలి కూడా దీనికి కారణం. సరిగా భోజనం చేయకపోవడం, ఎక్కువసేపు ఆకలితో ఉండడం, ఎక్కువగా జంక్ ఫుడ్ తినడం వల్ల ఈ కోరిక పెరుగుతుంది. అలాగే ఒత్తిడి, నిద్రలేమి, మానసిక అలసట కూడా స్వీట్లపై ఆసక్తిని పెంచుతాయి. కొంతకాలానికి ఇది అలవాటుగా మారి, స్వీట్లు లేకుండా ఉండలేనట్టు అనిపించవచ్చు.

## తరచూ స్వీట్లు తింటే వచ్చే సమస్యలు..

ఎక్కువగా స్వీట్లు తినడం వల్ల బరువు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపు తప్పి డయాబెటిస్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. దంత సమస్యలు, అలసట, బలహీనత వంటి సమస్యలూ రావచ్చు. కొందరిలో జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. ఈ అలవాటు ఎక్కువకాలం కొనసాగితే గుండె ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుంది.

## ఈ కోరికను ఎలా తగ్గించుకోవాలి?

స్వీట్లు తినాలనే కోరికను తగ్గించుకోవాలంటే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. సమయానికి భోజనం, స్నాక్స్ తినాలి. ఎక్కువసేపు ఆకలితో ఉండకూడదు. రోజూ తగినంత నీరు తాగాలి, మంచిగా నిద్రపోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా లేదా తేలికపాటి వ్యాయామం చేయవచ్చు. స్వీట్లకు బదులుగా పండ్లు, డ్రై ఫ్రూట్స్ లేదా ఆరోగ్యకరమైన స్నాక్స్ ఎంచుకోవడం మంచిది. అలాగే క్రమంగా స్వీట్లు తినే పరిమాణాన్ని తగ్గిస్తే ఈ అలవాటు అదుపులోకి వస్తుంది.

# కిడ్నీ స్టోన్స్ సహజంగా కరిగిపోవాలంటే ఏం చేయాలి?




కిడ్నీలో రాళ్లు చిన్నవిగా ఉన్నప్పుడే జాగ్రత్తలు తీసుకుంటే, పెద్ద చికిత్సలు అవసరం లేకుండా సహజంగా తగ్గించే అవకాశం ఉంటుంది. ఇటీవలి కాలంలో చాలా మందికి కిడ్నీ స్టోన్స్ సమస్య వస్తోంది. అనారోగ్యకరమైన జీవనశైలి, తక్కువ నీరు తాగడం, సరైన ఆహారం తీసుకోకపోవడం దీనికి ప్రధాన కారణాలు. కిడ్నీలో రాళ్లు పెద్దవిగా మారితే నడుము భాగంలో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, రక్తం రావడం వంటి సమస్యలు వస్తాయి. అయితే రోజువారీ ఆహారం, అలవాట్లలో కొద్దిగా మార్పులు చేసుకుంటే కిడ్నీ స్టోన్స్‌ను సహజంగా కరిగించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

## కిడ్నీ స్టోన్స్ సహజంగా కరిగిపోవాలంటే..

ఆహారంలో ఉప్పు ఎక్కువైతే, శరీరంలో కాల్షియం మూత్రం ద్వారా ఎక్కువగా బయటకు వస్తుంది. అది కిడ్నీలో చేరి రాళ్లుగా మారుతుంది. రోజుకు ఒక టీస్పూన్ కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదు. ఉప్పు తగ్గిస్తే కిడ్నీ స్టోన్స్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

నీరు ఎక్కువగా తాగాలి: రోజూ సరిపడా నీరు తాగడం చాలా ముఖ్యం. కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగాలి. నీరు ఎక్కువగా తాగితే మూత్రం ద్వారా వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. మూత్రం లేత పసుపు రంగులో ఉంటే నీరు సరిపడా తాగుతున్నారని అర్థం. ఇలా చేస్తే చిన్న రాళ్లు పెద్దవిగా మారకముందే బయటకు వెళ్లిపోతాయి.

సిట్రేస్ పండ్లు తినాలి: నిమ్మకాయ, నారింజ, ద్రాక్ష వంటి పండ్లు కిడ్నీ స్టోన్స్‌ను నివారిస్తాయి.

ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగడం చాలా మంచిది. రోజుకు అర కప్పు నిమ్మరసం నీటిలో కలిపి తాగవచ్చు.

ఆపిల్ సైడర్ వెనిగర్‌లో ఉండే ఎసిటిక్ యాసిడ్ కిడ్నీ స్టోన్స్‌ను కరిగించడంలో సహాయపడుతుంది. నీటిలో 2 టీస్పూన్లు ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగవచ్చు.

తులసి ఆకుల రసం కూడా రాళ్లను కరిగించడంలో ఉపయోగపడుతుంది.

తులసి రసం, తేనె కలిపి రోజుకు 1 టీస్పూన్ తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

దానిమ్మ జ్యూస్, ముల్లంగి కూడా కిడ్నీ ఆరోగ్యానికి మంచివి.

## ఏ ఆహారాలు తగ్గించాలి?

- టమోటా, పాలకూర, బీట్‌రూట్ వంటి ఆక్సలేట్ ఎక్కువగా ఉన్న ఆహారాలను తగ్గించాలి.
- రెడ్ మీట్, అధిక ప్రోటీన్ ఆహారాలు తగ్గించాలి.
- యూరిక్ యాసిడ్ ఎక్కువగా పెంచే ఆహారాలకు దూరంగా ఉండాలి.
- చక్కెర కలిగిన శీతల పానీయాలు తాగకూడదు.

## కిడ్నీ స్టోన్స్ ఉన్నవారి డైట్ ఎలా ఉండాలి?

- ప్రాసెస్ చేసిన ఆహారం, ఫాస్ట్ ఫుడ్స్ మానేయాలి.
- ఉప్పు, చక్కెర తక్కువగా తీసుకోవాలి.
- రోజుకు కనీసం 9 గ్లాసుల నీరు తాగాలి.
- తక్కువ ప్రోటీన్ ఆహారం తీసుకోవాలి.
- ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి.
- ఇవన్నీ పాటిస్తే కిడ్నీ స్టోన్స్ సమస్యను చాలా వరకు సహజంగా నియంత్రించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# మీ పిల్లలు వయసుకు తగ్గట్టు బరువు పెరగడం లేదా? కారణాలు తెలుసుకోండి.!



మీ పిల్లు వయసుకు తగినట్టుగా బరువు పెరగడం లేదా? బలహీనంగా కనిపిస్తున్నారా? అయితే ఈ విషయం తప్పకుండా తెలుసుకోవాలి. పిల్లలు తక్కువ బరువుగా ఉండటమనేది వారి ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. చాలామంది తల్లిదండ్రులు ఈ విషయంపై ఆందోళన పడుతుంటారు. పిల్లలు ఎందుకు బరువు పెరగడం లేదో తెలుసుకుని, సరైన జాగ్రత్తలు తీసుకుంటే వారి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

పిల్లలు బరువు పెరగకపోవడానికి అనేక కారణాలు ఉండొచ్చు. తక్కువ కేలరీల ఆహారం తీసుకోవడం, పోషక లోపాలు, ఐరన్ లోపం, సరైన ఆహార అలవాట్లు లేకపోవడం, తల్లిపాలు సరిగా అందకపోవడం వంటి కారణాలు ప్రధానమైనవి. ఇవన్నీ పిల్లల పెరుగుదలపై ప్రభావం చూపుతాయి. అందుకే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

## బలవంతంగా తినిపించకండి..

పిల్లల బరువు తక్కువగా ఉందని భావించి కొందరు తల్లిదండ్రులు వారికి బలవంతంగా తినిపిస్తుంటారు. అయితే ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఇది సరైన పద్ధతి కాదు. ఇలా చేయడం వల్ల పిల్లలకు ఆహారం మీద ఆసక్తి తగ్గుతుంది. బలవంతంగా తినిపించడం వల్ల పిల్లలు మరింత మొండిగా మారి తక్కువగా తినే అవకాశముంది. అందుకే పిల్లలకు బలవంతంగా కాకుండా.. రోజుకు అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, మధ్యలో స్నాక్స్ ఇలా ఒక పద్ధతి ప్రకారం ఇవ్వాలి. ఇది పిల్లల ఆరోగ్యకరమైన పెరుగుదలకు సాయపడుతుంది.

## టీవీ చూడకుండా ఉండాలి..

చాలా మంది పిల్లలు భోజనం చేస్తూ టీవీ లేదా మొబైల్ చూస్తుంటారు. భోజనం సమయంలో టీవీ చూడటం వల్ల పిల్లలు ఏమి తింటున్నారో దానిపై దృష్టి పెట్టలేరు. ఇది వారి ఆహార అలవాట్లు, మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.



తల్లిదండ్రులు భోజన సమయంలో టీవీని ఆపివేయాలి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు వంటి గాడ్జెట్లను పిల్లలకు దూరంగా ఉంచాలి. బదులుగా పిల్లలతో కలిసి కూర్చుని భోజనం చేయడం, ఆహారం గురించి మాట్లాడటం మంచిది. ఆహారం రంగు, రుచి, వాసన బాగుండేలా చూసుకుంటే పిల్లలకు తినాలనే ఆసక్తి పెరుగుతుంది.

## ఈ జాగ్రత్తలు తీసుకోండి..

పిల్లలు బరువు పెరగాలంటే సరైన కేలరీలు తప్పనిసరి. అయితే కేకులు, స్వీట్లు, బర్గర్లు, పిజ్జా వంటి జంక్ ఫుడ్ ఇవ్వకూడదు. నిపుణుల ప్రకారం.. పిల్లల ఆహారంలో కండెన్స్‌డ్ మిల్క్, క్రీమ్, పెరుగు, నెయ్యి వంటి పోషకాహారాలు ఉండాలి. అలాగే విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు కూడా ఇవ్వాలి. ఏ వయసు పిల్లలు ఎంత బరువు ఉండాలనే వివరాలు తెలుసుకోవడానికి డాక్టర్‌ను సంప్రదించాలి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
29 జనవరి
2026








### మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి పెరగడం వల్ల

# పిచ్‌ల స్వభావం మారుతోంది

**ఇండియాలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి!**

**టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్**

టెస్ట్ క్రికెట్ అంటే ఒకప్పుడు ఐదు రోజుల పాటు ఓపికతో ఆడే ఆట. కానీ ఇప్పుడు సీన్ మొత్తం మారిపోయింది. కేవలం మూడు లేదా నాలుగు రోజుల్లోనే మ్యాచ్‌లు ముగిసిపోతున్నాయి. అసలు బ్యాటర్లు తడబడటానికి బౌలర్లు రెచ్చిపోవడానికి కారణం కేవలం టెక్నిక్ లోపమేనా? లేక దీని వెనుక ఏదైనా బలమైన కారణం ఉందా? ఈ విషయంలో టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. డబ్ల్యూటీసీ పాయింట్ల వేటలో పడి అసలైన టెస్ట్ క్రికెట్ మజా ఎక్కడో మిస్ అవుతోందనే సంకేతాలను ఆయన ఇచ్చారు. డబ్ల్యూటీసీ పాయింట్ల ప్రాముఖ్యం పెరగడంతో హోమ్ టీమ్స్‌పై ప్రతి మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి విపరీతంగా పెరిగిపోయిందని రాహుల్ ద్రవిడ్ అభిప్రాయపడ్డారు. “పాత రోజుల్లో మనం కేవలం సిరీస్ గెలిస్తే చాలు అనుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ప్రతి టెస్ట్ మ్యాచ్ రిజల్ట్ పాయింట్ల పట్టికపై ప్రభావం చూపుతోంది” అని ఆయన పేర్కొన్నారు. ఈ ఒత్తిడి వల్లే పిచ్ క్యూరేటర్లు ఫలితం వచ్చేలా, అంటే బౌలర్లకు ఎక్కువగా అనుకూలించేలా వికెట్లను తయారు చేస్తున్నారని ద్రవిడ్ వివరించారు. దీనివల్ల బ్యాటర్లు క్రీజులో నిలబడటం కష్టతరంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.చాలామంది కేవలం ఇండియాలోనే పిచ్‌లు బౌలర్లకు సహకరిస్తాయని భావిస్తుంటారు. కానీ ద్రవిడ్ ఈ వాదనను కొట్టిపారేశారు. డబ్ల్యూటీసీ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఫలితం ఆధారిత పిచ్‌లే కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. హోమ్ అడ్వాంటేజ్‌ను వాడుకుంటూ ప్రత్యర్థిని దెబ్బకొట్టడానికి ప్రతి దేశం బౌలర్లకు అనుకూలించే వికెట్లనే కోరుకుంటోంది. ఎవరూ కూడా మ్యాచ్ డ్రా అవ్వాలని కోరుకోవడం లేదని, ఫలితం కోసం పిచ్‌లను ఎక్స్‌ట్రీమ్ కండిషన్స్‌లోకి తీసుకెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో కూడా ఈ పాయింట్ల ఒత్తిడిని చాలాసార్లు అనుభవించానని ద్రవిడ్ గుర్తు చేసుకున్నారు.ప్రస్తుతం జరుగుతున్న డబ్ల్యూటీసీ (2025-27) సైకిల్‌లో టీమ్ ఇండియా పరిస్థితి ఏమంత బాగోలేదు. తాజాగా అందుబాటులో ఉన్న పాయింట్ల పట్టిక ప్రకారం భారత్ 9 మ్యాచుల్లో 4 విజయాలు, 4 ఓటములతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. భారత్ విన్నింగ్ పర్సంటేజ్ కేవలం 48.15 శాతంగానే ఉంది. ఆస్ట్రేలియా 87.50 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, న్యూజిలాండ్, సౌత్ ఆఫ్రికా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. భారత్ గనుక 2027లో జరిగే ఫైనల్ చేరాలంటే రాబోయే సిరీస్‌ల్లో ప్రతి మ్యాచ్‌ను అత్యంత భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది.టీమ్ ఇండియా తన డబ్ల్యూటీసీ ప్రయాణంలో ఇప్పటివరకు మిశ్రమ ఫలితాలను అందుకుంది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకోగా, వెస్ట్ ఇండీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. అయితే సౌత్ ఆఫ్రికా చేతిలో సొంతగడ్డపైనే 0-2తో వైట్‌వాష్ అవ్వడం భారత్ అవకాశాలను దెబ్బతీసింది. పిచ్‌లు బౌలర్లకు ఎక్కువగా సహకరించడం వల్ల మన బ్యాటర్లు వరుసగా విఫలమవ్వడం ఇక్కడ గమనించాల్సిన విషయం. కేవలం ఫలితం కోసమే వికెట్లు తయారు చేయడం వల్ల టెస్ట్ క్రికెట్?లో ఉండే సహజమైన బ్యాటింగ్ క్లాస్ తగ్గిపోతోందని విశ్లేషకులు కూడా భావిస్తున్నారు.డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికను గమనిస్తే భారత్ కంటే పాకిస్థాన్ మెరుగైన స్థానంలో ఉండటం గమనార్హం. రాహుల్ ద్రవిడ్ చెప్పినట్లుగా ఫలితాల కోసం చూసే క్రమంలో బ్యాటింగ్ వైఫల్యాలు ఎదురవ్వకుండా జాగ్రత్త పడితేనే టీమ్ ఇండియా తన ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోగలదు. పిచ్‌ల తయారీలో సమతుల్యత పాటిస్తూ స్వదేశంలో జరిగే మ్యాచుల్లో గరిష్ఠ పాయింట్లు సాధించడం ఇప్పుడు టీమ్ ఇండియా ముందున్న ఏకైక మార్గం. డబ్ల్యూటీసీ ఒత్తిడిని అధిగమించి భారత్ అద్భుతం సృష్టిస్తుందో లేదో వేచి చూడాలి. ?ఏదేమైనా టెస్ట్ క్రికెట్‌లో పిచ్‌ల తయారీ అనేది డబ్ల్యూటీసీ పాయింట్ల చుట్టూ తిరుగుతోంది. రాహుల్ ద్రవిడ్ చేసిన ఈ కామెంట్స్ పిచ్ క్యూరేటర్లకు టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఒక కొత్త ఆలోచనను ఇస్తోంది. మరి రాబోయే మ్యాచుల్లో టీమ్ ఇండియా ఎలాంటి పిచ్‌లపై ఆడుతుందో వేచి చూడాలి.

## తమీమ్ రెహమాన్‌కు నాలుగు ఏళ్ల జైలు శిక్ష

లంక ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో కీలక తీర్పు వెలువడింది. దంబుల్లా థండర్స్ యజమాని తమీమ్ రెహమాన్‌ను కోర్టు దోషిగా తేల్చింది. అతనికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అయితే ఈ శిక్షతోపాటు, అతనిపై ఐదు సంవత్సరాల నిషేధం, 24 మిలియన్ శ్రీలంక రూపాయల జరిమానా కూడా విధించింది. బంగ్లాదేశ్ మూలానికి చెందిన తమీమ్ రెహమాన్ తనపై ఉన్న ఆరోపణలను అంగీకరించాడు. టోర్నమెంట్ సమయంలో తాను బెట్టింగ్ ఏర్పాటు చేశానని, ఒక ఆటగాడితో ఫిక్సింగ్ గురించి చర్చించానని అతను అంగీకరించాడు.శ్రీలంక అవినీతి నిరోధక చట్టం కింద తమీమ్ రెహమాన్ దోషిగా నిర్ధారించింది. ఇది 2019లో అమలులోకి వచ్చింది. రెహమాన్ 2024లో అరెస్టు అయ్యాడు. ఈ సంఘటన గురించి ఒక ఆటగాడు ఫిర్యాదు చేయడంతో మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. కొలంబో విమానాశ్రయంలో దుబాయ్‌కు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు రెహమాన్ అరెస్టు చేశారు. అతన్ని అదుపులోకి తీసుకున్నారు. రెహమాన్ బెయిల్‌పై విడుదలయ్యే ముందు చాలా వారాల పాటు జైలులో ఉన్నాడు. ఈ కేసులో దంబుల్లా జట్టు మేనేజర్‌గా ఉన్న పాకిస్తాన్ పౌరుడు ముజీబ్ ఉర్ రెహమాన్‌పై అరెస్ట్ వారెంట్ కూడా జారీ చేశారు.లంక ప్రీమియర్ లీగ్ 2020లో ప్రారంభమైంది. శ్రీలంకలోని ఐదు నగరాల పేర్లతో ఐదు జట్లు ఈ లీగ్‌లో పోటీపడతాయి. 2024 నాటికి టోర్నమెంట్ ఐదు సీజన్లు జరిగాయి. ప్రస్తుత ఛాంపియన్లు జాఫ్నా కింగ్స్, నాలుగుసార్లు గెలిచింది.

# విశాఖలో విఫలం!

**నాలుగో టీ20లో టీమిండియా ఓటమి**
**దూబేమెరుపుల వృథా**
**చెలరేగిన సీఫెర్ట్, కాన్వే, డారిల్**
**50 పరుగులతో న్యూజిలాండ్ గెలుపు**







విశాఖపట్నం:హ్యాట్రిక్ విజయాలతో ఇప్ప టికే సిరీస్ కైవసం చేసకున్న టీమిండియాకు నాలు గో టీ20లో మాత్రం షాక్ తగిలింది. బుధవారం విశాఖపట్నం వేదికగా జరిగిన 4వ టీ20లో అల్ రౌండ్ ప్రదర్శన చేసిన న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో భారతన్ను ఓడించి సిరీస్లో తొలి విజ యాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగుల భారీ స్కోరు చేసిం ది. టిమ్ సీఫెర్ట్ (62), కాన్వే (44), డారిల్ మిచెల్ (39 నాటౌట్) చెలరేగి బ్యాటింగ్ చేశారు. అనం తరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 18.4 ఓవర్లలో 165 పరుగులకే ఆలౌటైంది. భారత బ్యాటర్లలో శివమ్ దూబే (65; 23 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లు) విధ్వంసకర బ్యాటింగ్ మెరుపులు మెరిపించినా.. మిగతా బ్యాటర్లు విఫలమవడంతో టీమిండియాకు పరాభవం తప్పలేదు. రింకూ సింగ్ (39; 30 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సు), సంజూ శాంసన్ (24) పర్వాలేదనిపించినా.. అభిషేక్ శర్మ (0), కెప్టెన్ సూర్యకుమార్ (8), హార్దిక్ పాండ్య (2) పూర్తిగా తేలిపోయారు. కివీస్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ 3 వికెట్లతో విజృంభించగా.. జాకబ్ డఫీ, ఇష్ సోధి తలా 2 వికెట్లు పడగొట్టారు. మరోవైపు మాట్ హెన్రీ, జాక్కు చెరో వికెట్ దక్కింది. ఇక ఇరుజట్ల మధ్య తిరు వనంతపురం వేదికగా 31న (శనివారం) ఆఖరి టీ20 మ్యాచ్ జరగనుంది.

**ఓపెనర్ల జోరు..**

అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యా టింగ్కు దిగిన న్యూజిలాందు ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, డావెన్ కాన్వే అదిరే ఆరంభాన్ని అందిం చారు. చెలరేగి ఆడిన వీరు తొలి వికెట్ కు 8.2 ఓవర్లలోనే శతక భాగస్వామ్యం ఏర్పర్చు కున్నారు. తర్వాత కుల్దీప్ సూపర్స్ బంతితో కాన్వే (44; 23 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సు) నుఔట్ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడగొట్టాడు. తర్వాత వచ్చిన రచిన్ రవీంద్ర (2)ను బుమ్రా పెవిలియనికి పంపాడు. ఈ దశలో ఆకాశమే హద్దుగా ఆడుతూ కేవలం 25 బంతుల్లోనే రికార్డు హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న పీపెర్ట్ (62:36 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సు)ను చివరికీ అర్షదీప్ రింకూ చేత క్యాచ్ పట్టించాడు. అనంతరం గ్లెన్ ఫిలిప్స్ (24), డారిల్ మిచెల్ (39 నాటౌట్; 18 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు), కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (11), జాక్ (18) కూడా వేగంగా ఆడటంతో చివరికీ కివీస్ నిర్ణీత ఓవర్లలో 215/7భారీస్కోరు సాధించింది. భారత బౌలర్లలో అర్షప్ సింగ్, కుల్దీప్ యాదవ్ చెరో 2 వికెట్లు పడగొట్టగా.. బుమ్రా, రవి బిష్ణోయ్ తలా తలా వికెట్ దక్కించుకున్నారు.

## మీరు తప్పుకుంటే మేము రెడీ..

**పాకిస్థాన్‌కు ఐర్లాండ్ అల్టిమేటం**




పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతమ జట్టు ప్రపంచకప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంపై ఐర్లాండ్ క్రికెట్ బోర్డు వేసిన కౌంటర్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. వచ్చే టీ20 ప్రపంచకప్‌లో తమ జట్టు పాల్గొంటుందా లేదా అనే విషయంలో పాకిస్థాన్ ఇంకా దోబూచులాడుతోంది. భద్రతా కారణాలు లేదా ప్రభుత్వ అనుమతి సాకులు చూపుతూ పీసీబీ కాలయాపన చేస్తుండటంతో, ఐర్లాండ్ క్రికెట్ బోర్డు అత్యంత వ్యంగ్యంగా స్పందించింది. ఒకవేళ పాకిస్థాన్ గనుక ప్రపంచకప్ నుండి తప్పుకుంటే , ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఐర్లాండ్ ప్రకటించింది. అయితే, ఈ ప్రకటనలో వారు జోడించిన లాజిస్టికల్ కష్టాలు ఇప్పుడు అందరినీ నవ్విస్తున్నాయి. ఐర్లాండ్ తన ట్వీట్‌లో ఇలా పేర్కొంది- “పాకిస్థాన్ తమ నిర్ణయాన్ని త్వరగా చెబితే బాగుంటుంది. ఫిబ్రవరి 2న వారు తప్పుకుంటున్నట్లు ప్రకటిస్తే, మేము వెంటనే విమానం ఎక్కడానికి సిద్ధం. కానీ, ఫిబ్రవరి 7 నాటికి కొలంబో చేరుకోవాలంటే విమాన ప్రయాణ షెడ్యూల్స్ మాకు ఒక పెద్ద పీడకలలా మారతాయి. సమయానికి చేరుకోవడం మాకు చాలా ముఖ్యం.”. పాకిస్థాన్ నిర్ణయం కోసం ఎదురుచూడటం వల్ల కలిగే అసౌకర్యాన్ని ఐర్లాండ్ చాలా సున్నితంగా, హాస్యంగా ఎత్తిచూపింది. ఈ పోస్ట్‌లో అన్నింటికంటే హైలైట్ ఏమిటంటే.. “మా ఓపెనింగ్ బ్యాటర్ ఒక ఇన్సోమ్నియాక్ అంటే నిద్రలేమితో బాధపడే వ్యక్తి !” అని పేర్కొనడం. అంటే, విమాన ప్రయాణాల్లో జాప్యం జరిగితే లేదా షెడ్యూల్స్ తారుమారైతే, నిద్రలేని తమ ఓపెనర్ పరిస్థితి ఏంటని ఐర్లాండ్ చమత్కరించింది. ఈ హిలేరియస్ పోస్ట్ చూసిన నెటిజన్లు.. పాకిస్థాన్‌ను ఇంతకంటే బాగా ఎవరూ అవమానించలేరు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్ వేదికపై ఒక బోర్డు మరో బోర్డును ఇలా ఆటపట్టించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వం నుండి అనుమతి రాకపోవడంతో ఆ జట్టు మెగా టోర్నీకి రావడంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఐర్లాండ్ వేసిన ఈ కౌంటర్‌తో పీసీబీ ఆత్మరక్షణలో పడింది. ఒకవేళ పాకిస్థాన్ రాకపోతే ఐర్లాండ్‌కు లక్కీ ఛాన్స్ దక్కుతుంది, కానీ ఆ ప్రయాణ గందరగోళాన్ని వారు ఎలా తట్టుకుంటారో అన్నది ఇప్పుడు క్రికెట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ట్వీట్ దెబ్బకు పాక్ బోర్డు వేగంగా స్పందిస్తుందేమో చూడాలి.

## భారత్‌తో ఆడుతారా? రూ.348 కోట్లు కడుతారా?

**పాకిస్థాన్ కు బ్రాడ్‌కాస్టర్స్ వార్నింగ్!**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే విషయమై దాయదీ పాకిస్థాన్ నాటకం ఆడుతోంది. టోర్నీలో పాల్గొనమని, భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తామని మీడియాకు లీకులు ఇస్తూ. ఐసీసీని బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం చేస్తోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఆడకుండా బంగ్లాదేశ్‌ను ఉసిగొల్పిన పాకిస్థాన్.. ఆఖరికి ఆ జట్టును ఆగం చేసింది. తాము అండగా ఉంటామని చెప్పి సైడ్ అయ్యింది. పాకిస్థాన్‌ను నమ్ముకొని బంగ్లాదేశ్ తీవ్రంగా నష్టపోయింది. అయితే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీని బహిష్కరించినా.. భారత్‌తో మ్యాచ్ ఆడకపోయినా పాకిస్థాన్ క్రికెట్ మొత్తం సర్వనాశనమవనుంది. ముఖ్యంగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు 38 మిలియన్ డాలర్లు(దాదాపు రూ. 348 కోట్ల) నష్టపోవాల్సి ఉంటుందని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ప్రపంచ క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ మరో మ్యాచ్‌కు ఉండదు. యావత్ క్రికెట్ ప్రపంచం ఈ మ్యాచ్‌ను ఆసక్తిగా తిలకిస్తోంది. దాంతో ఈ మ్యాచ్ కోసం బ్రాడ్‌కాస్టర్లు, స్పాన్సర్లు, అడ్వర్టైజింగ్ కంపెనీలు వందల కోట్లు సంపాదిస్తాయి. భారత్-పాక్ మ్యాచ్‌కు ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం దాదాపు రూ. 348 కోట్లు. ఇప్పటికే బ్రాడ్‌కాస్టర్స్ ఈ మ్యాచ్ నేపథ్యంలో ఆయా వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాయి.ఒకవేళ ఈ మ్యాచ్‌ను పాకిస్థాన్ బహిష్కరిస్తే.. ఆ నష్టాన్ని పీసీబీ నుంచి వసూలు చేయనుంది. ఇందుకోసం వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఐసీసీ నుంచి పాకిస్థాన్‌కు రావాల్సిన వాటాలో కోత విధించనున్నారు. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న పీసీబీకి ఇంత మొత్తం చెల్లించడం కోలుకోలేని దెబ్బనే. కాబట్టి పాకిస్థాన్ ఐసీసీ టీ20 ప్రపంచకప్‌తో పాటు అన్ని మ్యాచ్ ఆడుతుందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే పాకిస్థాన్ జట్టును పీసీబీ ఆలస్యంగా ప్రకటించినా.. టోర్నీలో పాల్గొనే విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని పీసీబీ ఛైర్మెన్ మోహ్‌సిన్ నఖ్వీ తెలిపాడు. తుది నిర్ణయం జనవరి 30 లేదా ఫిబ్రవరి 2న వెల్లడిస్తామని ట్వీట్ చేశాడు.'మా ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్‌తో సమావేశమయ్యాను. ఐసీసీలో చోటు చేసుకున్న పరిణామాలన్నింటిని ఆయనకు కులంకషంగా వివరించాను. పాక్‌కు ఉన్న అన్నీ ఆప్షన్స్‌ను పరిగణలోకి తీసుకోని పరిష్కారం కనుగొనాలని ఆదేశించారు. మెగా టోర్నీలో పాల్గొనే విషయంపై తుది నిర్ణయం శుక్రవారం లేదా వచ్చే సోమవారం వెల్లడిస్తాం.'అని ట్వీట్ పేర్కొన్నాడు.

## అభిషేక్ శర్మ గేల్ కన్నా డేంజరస్ బ్యాటర్

**అభిషేక్ శర్మపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు**




టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు కురిపించాడు. యూనివర్సల్ బాస్, వెస్టిండీస్ క్రికెటర్ క్రిస్ గేల్ కంటే అభిషేక్ శర్మ విధ్వంసకరమైన ఆటగాడని కొనియాడాడు. గేల్ క్రీజులో సెట్ అయ్యేందుకు సమయం తీసుకునేవాడని, కానీ అభిషేక్ శర్మ ఎదుర్కొన్న తొలి బంతి నుంచే దూకుడుగా ఆడుతాడని తెలిపాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. తొలి టీ20లో కివీస్ బౌలర్లను ఊచకోత కోసిన అభిషేక శర్మ.. రెండో మ్యాచ్‌లో గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగి వారిని ఊపిరి పీల్చుకోనిచ్చాడు. మూడో టీ20లో మళ్లీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది భారత్ తరఫున ఈ ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అభిషేక్ శర్మ గురించి మాట్లాడిన మహమ్మద్ కైఫ్ అతన్ని ఆకాశానికెత్తాడు. ‘సాధారణంగా దూకుడుగా ఆడే ఆటగాళ్లు నిలకడగా రాణించలేరు. నేను చాలా మంది బిగ్ ప్లేయర్లను గమనించాను. క్రిస్ గేల్ ఇలాగే పెద్ద పెద్ద షాట్లు ఆడేవాడు. కానీ అతను చాలా తెలివిగా బ్యాటింగ్ చేసేవాడు. క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకునేవాడు. అందుకోసం అవసరమైతే మెయిడిన్ ఓవర్లు కూడా ఆడేవాడు. ముఖ్యంగా బెంగళూరు వంటి పిచ్‌లపై చాలా స్లోగా బ్యాటింగ్ ప్రారంభించేవాడు.ఆ తర్వాతే వేగం పెంచేవాడు. కానీ అభిషేక్ శర్మ అతనికి పూర్తి విరుద్ధం. గేల్‌లా అతను క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకోడు. వచ్చిరావడంతోనే భారీ షాట్లు ఆడుతాడు. అలా బ్యాట్‌తో భారీ షాట్లు ఆడే బ్యాటర్లలో నిలకడ ఉండదు. కానీ అభిషేక్ శర్మ మాత్రం నిలకడగా రాణిస్తున్నాడు. ప్రతీ మ్యాచ్‌లో తన సత్తా ఏంటో నిరూపించుకుంటున్నాడు. కేవలం 12, 14 బంతులే ఆడుతున్నా.. 60 నుంచి 70 పరుగులు రాబడుతున్నాడు. అదే అతన్ని మ్యాచ్ విన్నర్‌గా నిలబెడుతుంది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026లో అభిషేక్ శర్మ చెలరేగితే టీమిండియానే విజేతగా నిలుస్తుంది.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.అభిషేక్ శర్మ విధ్వంసం, టీమిండియా అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 3-0తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. నాలుగో మ్యాచ్ వైజాగ్ వేదికగా మరికొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే ఈ మైదానంలో అభిషేక్ శర్మ సిక్సర్ల సునామీ చూసేందుకు ఫ్యాన్స్ రెడీగా ఉన్నారు.

CINEMA

గురువారం
29 జనవరి
2026

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



# అల్లు అర్జున్, లోకేశ్ మూవీకి సోషల్ మీడియాలో ట్రెండ్





అల్లు అర్జున్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎఎ23గా ఇది ప్రచారంలో ఉంది. ఇంకా షూటింగ్ కూడా ప్రారంభం కాని ఈ సినిమా అప్పుడే సోషల్ మీడియాలో రికార్డును సొంతం చేసుకుంది. ఇటీవల ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ థీమ్ సాంగ్ విడుదల చేశారు. ఇప్పుడది సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఏకంగా ఈ థీమ్ సాంగ్‌పై ఇన్‌స్టాలో 3,55,000 రీల్స్ క్రియేట్ అయ్యాయి. కొన్ని రోజులుగా ట్రెండ్ అవుతోన్న 'ఎనిబిసనీటబీఇ। ఓ÷ూబ।'÷బి వీడియోకు ఈ సాంగ్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో 13 రోజుల్లోనే లక్షల రీల్స్ ఈ పాటతో క్రియేట్ అయ్యాయి. అత్యధిక రీల్స్ పొందిన థీమ్ సాంగ్‌గా ఈ పాట రికార్డు నెలకొల్పింది. ఇప్పటికీ టాప్‌లో కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ మూవీలో దీపికా పదుకొణె కథానాయికగా కనిపించనున్నారు. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా అట్లీ దీని గురించి మాట్లాడుతూ.. అద్భుతమైన అవుట్‌పుట్ కోసం నిద్ర లేని రాత్రులు గడుపుతున్నట్లు చెప్పారు. అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

# మెస్మరైజ్ చేస్తున్న తమన్నా!

బాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా, సోషల్ మీడియాలో మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఎప్పుడూ ట్రెండీగా ఉండే తమన్నా, ఈసారి క్లాసిక్ , ఎలిగెంట్ లుక్ లో మెరిసిపోతూ కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది. స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోతున్న మిల్కీ బ్యూటీ ను చూసి అభిమానులు క్వీన్ ఆఫ్ స్టైల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.. తమన్నా తన ఫ్యాషన్ సెన్స్ గురించి చెబుతూ ఆభరణాల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నాకు ఆభరణాలు అంటే ఎప్పుడూ కేవలం ఇతరుల దృష్టిని ఆకర్షించడం గురించి మాత్రమే కాదు, అవి మన వ్యక్తిత్వానికి ఎంతలా అమరుతాయనేది ముఖ్యం. ఆభరణం మన వ్యక్తిగత శైలిని పెంచాలి తప్ప, అది మనల్ని అధిగమించకూడదు" అని ఆమె పేర్కొన్నారు. తాను ఎప్పుడూ మెరుగైన బేసిక్స్‌ను ఇష్టపడతానని, సహజంగా అనిపించే వస్తువులను ధరించడం, ఒక ఉద్దేశంతో వాటిని సేకరించడం తన అలవాటని వివరించారు. చక్కటి ఆభరణాలలో పెట్టుబడి పెట్టడం అంటే, అవి కేవలం అలంకరణ వస్తువులుగా కాకుండా, మనల్ని మనం వ్యక్తీకరించే విధానంలో ఒక భాగంగా మారాలని ఆమె తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. తమన్నా షేర్ చేసిన తాజా ఫోటోలలో ఆమె ధరించిన అవుట్‌ఫిట్ ఆమె ఎలిగెన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లింది. మినిమల్ మేకప్, సింపుల్ హెయిర్ స్టైల్ , ఆమె సిగ్నేచర్ స్టైల్‌తో కెమెరాకు ఫోజులిచ్చిన తీరు నెటిజన్లను కట్టిపడేస్తోంది. ఎలిగెన్స్ అంటే కేవలం బట్టలు మాత్రమే కాదు, అది మన ఆటిట్యూడ్‌లో ఉంటుంది అని చెప్పకనే చెబుతోంది ఈ భామ. ఈ పోస్ట్ కింద కొందరు అభిమానులు 'ఎవర్ గ్రీన్ బ్యూటీ' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. కేవలం కొద్ది నిమిషాల్లోనే ఈ ఫోటోలు లక్షలాది లైకులను సంపాదించుకోవడం తమన్నా క్రేజ్ కు నిదర్శనం. ప్రస్తుతం తమన్నా తన కెరీర్‌లో అత్యుత్తమ దశలో ఉంది. ఒకవైపు సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు ఓటీటీ ప్లాట్‌ఫారమ్స్ పై కూడా తన హవా చాటుతోంది. గత ఏడాది వచ్చిన ఓదెల 2 హిట్ అవ్వడంతో ఆమె జోరు పెరిగింది. హిందీలో కూడా వం-~స ప్రాజెక్టులతో బిజీగా ఉంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. సోషల్ మీడియాలో ఆమె ఇచ్చే ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ యంగ్ హీరోయిన్లకు సైతం గట్టి పోటీనిస్తున్నాయి. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తూ, ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో ప్రయోగాలు చేస్తూ మెస్మరైజ్ చేస్తోంది. ఈ లేటెస్ట్ ఎలిగెంట్ లుక్ తమన్నాలోని అసలైన క్లాస్ ను బయటకు తీసింది. ఇలాంటి మరిన్ని అద్భుతమైన లుక్స్‌తో ఆమె మరింతగా అలరించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.





# అక్కకు తమ్ముడు రామ్‌చరణ్ గిఫ్ట్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా రీజినల్ ఇండస్ట్రీలో హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టించింది. చాలా కాలం తర్వాత చిరంజీవిని ఫుల్ ఫామ్‌లో చూసిన అభిమానులు ఈ సినిమాను పండగలా సెలబ్రేట్ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మించగా, ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని అంత అద్భుతంగా నిర్మించినందుకు రామ్ చరణ్.. తన సోదరి సుస్మితకి క్యూట్ గిఫ్ట్ ఇచ్చారు. సుస్మిత కొణిదెల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నాన్నకి చాలా మంచి గిఫ్ట్ ఇచ్చావు.సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.ఇప్పుడు నీకు దిష్టి తగులుతుంది కాబట్టి ఇది వేసుకో అని రామ్ చరణ్ తన అక్కకి ఈవిల్ ఐ బ్రేస్‌లెట్‌ని గిఫ్ట్‌గా ఇచ్చాడని రామ్ చరణ్ సోదరి సుస్మిత తెలియజేశారు. తమ్ముడు చూపించిన ప్రేమపై మెగా డాటర్ ఫుల్ ఖుష్ అయింది. ఆమె చేసిన కామెంట్స్ కూడా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# సెట్‌లో మమ్ముట్టికి సన్మానం

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 40 ఏండ్లుగా సినిమా రంగంలో అతడు అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డును కేందప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ శుభసందర్భంగా ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పాదయాత్ర' సినిమా షూటింగ్ సెట్స్‌లో చిత్ర బృందం మమ్ముట్టిని ఘనంగా సన్మానించింది. భారత ప్రభుత్వం 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోనే మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ప్రకటించడంతో సెట్స్‌లో పండుగ వాతావరణం నెలకొంది. లెజెండరీ దర్శకుడు అడూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెట్స్‌లో యూనిట్ సభ్యులందరూ కలిసి మమ్ముట్టిని సత్కరించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మమ్ముట్టి మరియు అడూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం, అదే సమయంలో ఈ గౌరవం దక్కడం విశేషం. గతంలో 1998లో పద్మశ్రీ, 2022లో కేరళ ప్రభ పురస్కారాలు అందుకున్న మమ్ముట్టి ఇప్పుడు పద్మభూషణ్ గ్రహీతగా నిలిచారు.




# పెళ్లి చూపుల నుంచి నేటి వరకు ఒత్తిడి తట్టుకుంటూనే ఉన్నా: తరుణ్ భాస్కర్

తెలుగు సినీ పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నవారిలో తరుణ్ భాస్కర్ ఒకరు. తన ప్రత్యేక కథా శైలి, వినూత్న ప్రయత్నాలతో ఆయనను 'స్టోరీ మేకర్'గా గుర్తిస్తారు. తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందిన 'ఓం శాంతి శాంతి శాంతిః' జనవరి 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మీడియాతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. తరుణ్ తన కెరీర్ మొదటి సినిమాగా వచ్చిన 'పెళ్లి చూపులు' విజయాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఆ విజయం నా కోసం ఎక్కువ ఒత్తిడిని తెచ్చింది' అని చెప్పారు. ఆ సమయంలో ఆయనకు ఎదురైన భయాలు, ఆందోళనలు, విజయంతో పాటు వచ్చిన బాధ్యతలన్నీ మామూలు అనుభవం కాదని అన్నారు. సినిమా రిలీజ్ సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైందని స్పష్టం చేశాడు. విజయాన్ని సులభంగా స్వీకరించడం, అపజయాన్ని అధిగమించడం నిజమైన విద్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ఈషా రెబ్బ నటించగా, యూత్ ఫుల్ ఎలిమెంట్స్, హ్యూమర్, సెంటిమెంట్ అన్నీ తగినంత మేళవించ బడ్డాయని తెలిసింది. తరుణ్ తన ప్రత్యేకమైన శైలిలో కథను రాసి, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని నిర్మాతలు తెలిపారు. కేవలం దర్శకుడిగా కాకుండా, నటుడిగా కూడా తన మార్క్ సినిమాలను కొనసాగిస్తూ, ప్రతి సినిమాతో లోకల్ కల్చర్ ను విశేషంగా ప్రతిబింబించాలను కుంటున్నారని ఆయన చెప్పినారు. తరుణ్ భాస్కర్ ఈ ప్రయాణంలో ఒక బలమైన పాఠాన్ని అందించారు. విజయం వచ్చినా, విఫలం అయినా, దానిని తట్టుకోవడమే నిజమైన గెలుపు. 'పెళ్లి చూపులు' నాటి ఆందోళనల నుండి నేడు 'ఓం శాంతి శాంతి శాంతిః' వరకు ఆయన నిరంతర కృషి, క్రియేటివిటీ, ధైర్యం యువ దర్శకులకు మార్గదర్శకం. జనవరి 30న విడుదలయ్యే ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986